






# తూప్రాన్ లిఫ్టు ఇరిగేషన్‌కు గద్దర్ పేరు

- హల్దీవాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు...
- 'గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్'గా నామకరణ
- గద్దర్ చొరవతో హల్దీవాగుకు లిఫ్ట్
- గద్దర్ పేరు పెట్టాలని తూప్రాన్ మున్సిపాలిటీలో
- చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో తీర్మానం



**తూప్రాన్-నవభూమి:** దివంగత ఉద్యమనేత, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు మరో గౌరవం దక్కింది. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ శివారులోని హల్దీవాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు... 'గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస'గా నామకరణం చేశారు. ఆయన స్వగ్రామమైన తూప్రాన్‌లోని పెద్ద చెరువు... 1986 నుంచి 2016 వరకు దాదాపు మూడు దశాబ్దాల పాటు నిండలేదు. 'మై విలేజ్ ఆఫ్టర్ 60 ఇయర్స్' పుస్తక రచన కోసం గతంలో ఆయన ఇక్కడ పర్యటించారు. ఆ సమయంలో పెద్దచెరువు నిండటం లేదని పలువురు గద్దర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని హల్దీవాగు నుంచి లిఫ్ట్ ఏర్పాటు కోసం రూ. 3.61 కోట్లు మంజూరు చేయించారు.

అయితే, పెద్దచెరువు పంప్‌హౌసకు గద్దర్ పేరు పెట్టాలని తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల తీర్మానం చేశారు.

ఈ మేరకు శుక్రవారం దానికి 'గద్దర్ లిఫ్టు ఇరిగేషన్ పంప్‌హౌస'గా నామకరణం చేశారు.

# ఆదాయ మార్గాల అన్వేషించండి

- వాణిజ్య పన్నులు, గనులు, ఇసుకపై దృష్టి పెట్టండి
- ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు
- ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి
- పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి
- స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం
- శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు.

కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# కొండా సురేఖ ఎపిసోడ్ ఎండ్

- తన వ్యాఖ్యలను ఆమె ఉపసంహరించుకున్నప్పుడే విషయం క్లోజ్
- కేటీఆర్ తీరు వల్లే అలా.. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదు




**హైదరాబాద్-నవభూమి:** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నాగార్జున కుటుంబంపైన చేసిన వ్యాఖ్యలు ఆమె వెనక్కు తీసుకున్నరోజే ఈ అంశం ముగిసిపోయిందని పేర్కొన్నారు. సురేఖ అంశంపై అధిష్ఠానం కూడా ఏ వివరణా కోరలేదన్నారు. నాగార్జునపై సురేఖ ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని, కేటీఆర్ తీరు వల్లే అలా మాట్లాడారని చెప్పారు. అయినా కూడా సురేఖ అలా మాట్లాడాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కోర్టును ఆశ్రయించడంపై స్పందిస్తూ కోర్టు ఏమి చెబుతుందో చూద్దామని పేర్కొన్నారు. రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ దీపావళి లోపున చేస్తామని వెల్లడించారు.

నెల రోజుల లోపు టీపీసీసీ కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం మహేశ్ కుమార్‌గౌడ్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రభుత్వం దృష్టి అంతా ప్రస్తుతం మూసీ ప్రక్షాళనపైనే ఉందన్నారు. మూసీ సుందరీకరణ రెండో అంశమన్నారు. డీపీఆర్ అవసరం సుందరీకరణకోసమే కానీ ప్రక్షాళన కోసం కాదని స్పష్టం ఇచ్చారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూసీ బాధితుల్లో సగం మంది ప్రక్షాళనకు ఒప్పుకొన్నారని వెల్లడించారు. కాగా తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వేదికగా తమ గొంతును వినిపించామే కానీ.. బీఆర్ఎస్ వారిలాగా దుర్వినియోగం చేయలేన్నారు. ఆ పార్టీ నేతలు దుబాయి నుంచి సోషల్ మీడియా ఖాతాలు తెరిచి వాటి ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారరన్నారని విమర్శించారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు

### ఫ్రెండ్స్ యూత్ మామిడి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం









**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి:**వనస్థలిపురం,కమలానగర్ రోడ్ నెంబర్ 5 లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు తొమ్మిదవ రోజున మహిశాసురా మార్ధిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు శుక్రవారం రోజు ఫ్రెండ్ యూత్ మామిడి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమాలను దుర్గ దేవి మండపంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మామిడి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు,ఆడబిడ్డలందరికీ ఆ విజయ దుర్గ దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఘనంగా వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### జిఎచ్‌యంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**తెలంగాణ సంస్కృతి సద్దుల బతుకమ్మ నేపథ్యంలో నిన్న సాయంత్రం 6:00 గంటలకు నుండి తెల్లవారుజామున 1:00 గంటల దాకా మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన బతుకమ్మ డీజే ఆట-పాటల నిర్వహణలో పెద్ద ఎత్తున ఆడపడుచులు, యువతులు పాల్గొని జనసంద్రంగా పెద్ద చెరువు ప్రాంగణం మారిందని తెలిపారు ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేసి సోదరీ సోదరీమణులకు కన్నులపండుగగా ఎంతో అద్భుతంగా హైదరాబాద్ తర్వాత మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి  సద్దుల బతుకమ్మ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బతుకమ్మ ప్రాంగణానికి విచ్చేసిన ఆడపడుచులు, యువతులు ఈ బతుకమ్మ వేదికను వారి యొక్క ఆటలతో ఎంతో చక్కగా ఆస్వాదించి, సంతోషం వ్యక్తపరిచారని అదే విధంగా దాదాపు 400 మంది ఆడపడుచులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని ప్రతి సంవత్సరం ఎంగిలిపువ్వు, బతుకమ్మ సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆడపడుచులు, యువతలు తరలివస్తారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

















# ఘనంగా నవరాత్రి ఉత్సవలలో ప్రత్యేక పూజలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ లలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత మండపాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాముల యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు దొడ్డి మల్లికార్జున్ కుంటి భాస్కర్, ఈశ్వర్, సురేష్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, పవన్ కుమార్, గట్టు బాలకృష్ణ, గౌర కిషోర్, గట్టు మహిపాల్, సూర్నగంటి విజయ్, కుమార్, గుడ్ల మల్లికార్జున, సుధాకర్, మూర్తి, ఉదయ్, సోను, బాబు, దేవేందర్, రవికుమార్, గోపాల్, సుభాష్, ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు











## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**హైదరాబాద్, అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలని మేం భావిస్తున్నాం నిరుద్యోగ సమస్య పరిష్కారంతో పాటు నాణ్యమైన విద్య, నిరుపేదలకు వైద్యం అందిస్తామని మాట ఇచ్చాం..గత ప్రభుత్వం పేద పిల్లలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేసింది.రాష్ట్రంలో 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది.పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని మా నిర్ణయం తీసుకుంది.విద్యా శాఖను సమూలంగా ప్రక్షాళన చేయాలని మేం భావించాం.అందుకే టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించాం.22లక్షల కోట్ల బడ్జెట్ ను ఖర్చు చేసిన కేసీఆర్.. 7 లక్షల అప్పు చేసిన కేసీఆర్..ప్రభుత్వ పాఠశాలలల్లో మౌలిక వసతులకు 10వేల కోట్లు ఖర్చు చేయలేదు.పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతోనే కేసీఆర్ 5వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు.పేదలకు విద్యను చేరువ చేసేందుకే మేం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం..1972 పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని తీసుకొచ్చారు.పీవీ దార్శనీక ఆలోచనతో బుర్రా వెంకటేశం లాంటివారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారు.గత ప్రభుత్వం పేదలకు విద్యను అందించేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టలేదు.... కానీ మేం చేస్తుంటే తప్పుపడుతున్నారు..ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం ఉంది..ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదు..కానీ కోట్లాది రూపాయలతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? ఏ దొరలు పేదలకు విద్య, వైద్యం దూరం చేశారో... ఆ దొరల పక్కన చేరి బలహీన వర్గాలకు మంచి చేస్తే విమర్శిస్తున్నారు.కేసీఆర్ చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలు గొర్రెలు, బర్రెలు కాసుకుని బతకాలా?మేం అధికారంలోకి రాగానే 90రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం.నిన్న 11వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించాం..కుల మతాల మధ్య వైషమ్యాలు తొలగొంచడం మా విధానం కానీ వాళ్ల కుటుంబ సభ్యులే రాజ్యాలు ఏలాలనేది కేసీఆర్ విధానం..ఏం? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలి కానీ... పేదల పిల్లలు బర్రెలు, గొర్రెలు కాసుకోవాలా? బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించినన పార్టీ కాంగ్రెస్.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ..పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్ కు గుండు సున్నా ఇచ్చినా వారికి జ్ఞానోదయం కాలేదు.వాళ్లకు జ్ఞానోదయం కాకపోయినా ఫరవాలేదు... మా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఏమైందో అర్ధం కావడం లేదు..రాష్ట్రంలో ని 1023 రెసిడెన్షియల్ స్కూల్స్ లో కేసీఆర్ పాలనలో కనీస మౌలిక వసతులు కల్పించలేదు.33జిల్లాల్లో ప్రభుత్వ స్థలాన్ని దిగమింగి కేసీఆర్ పార్టీ భవనాలు కట్టుకుండు..పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమి, పైసలు ఉన్నయ్ కానీ.. పిల్లలకు బడికి మౌలిక వసతులు కల్పించాలన్న ఆలోచన ఆయనకు రాలేదు..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేరుగా ఉంటే వారి మనసుల్లో విషం నిడుతుతుంది.అందుకే కుల మతాలకు అతీతంగా కలిసి ఉండాలనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం

## ముందు ఇక్కడి కార్మికులకు తరువాత

# ఇతరులకు కేటాయించండి

◆ **సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్11:(నవభూమి ప్రతినిధి )** జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్రసమితిసభ్యులుఏసురత్నం,నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట వన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 40సంవత్సరాలుగా చివరి బస్టాప్ వద్ద అడ్డా ఏర్పాటు చేసుకొని పని చేస్తుంటే జనాభా పెరగడం,వాహనాల రద్దీ పెరగడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు,ఆక్సిడెంట్ జరిగి మరణాలు కూడా సంభావించి మృతి చెందిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని 2 సంవత్సరాలు క్రితం హెచ్ఎంటి ఖాళీ స్థలంలో అడ్డగా ఏర్పర్చుకొని పని చేస్తున్నారని ఈ విషయాన్ని లేబర్ ఆఫీస్ లో,అదే విధంగా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వగా 2 నెలల క్రితం గాజులరామారం ఆర్ఐ వచ్చి సర్వే జరిపి పరిశీలించడం కూడా జరిగిందన్నారు. నేడు ఆకస్మతుగా ఈ స్థలాన్ని అమల బ్లూ క్రాస్ సొసైటీకి కేటాయించమని,అడ్డా నాయకులను కానీ, ఎవ్వరికి చెప్పకుండా ఇక్కడ ఉన్న జాతీయ జండాను,కార్మిక జండాను తొలగించి స్థలాన్ని చదును చెయ్యడం దారుణమని, భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించి తరువాత ఇతరులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.స్థలం కేటాయించకుండా అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్,సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గయ్య,ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రవి,రాము, నాయకులు సామెల్,యాదగిరి, సోమయ్య,వెంకన్న,చంద్రయ్య, సైదులు,కరుణాకర్,అంజి,మధు పాల్గొన్నారు.



## బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆధ్వర్యంలో పథ సంచలన కార్యక్రమం







**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి** శుక్రవారం రోజు చంపాపేట్ డివిజన్ మంద నరసింహారెడ్డి గార్డెన్స్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆధ్వర్యంలో 100వ విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహించిన పథ సంచలన కార్యక్రమంలో బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది

## సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ అమ్మవారికి పూజలు.. వేదపండితుల ఆశీర్వాదం

**ఖైరతాబాద్‌ ‌అక్టోబరు 11( నవభూమి ప్రతినిధి),** బల్కంపేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సద్దుల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ పాల్గొని పాల్గొని అమ్మవారిని ప్రార్థించి వేదపండితుల ఆశీర్వాదం అందుకున్నారు.ఇది తెలంగాణ యొక్క నిజమైన సంస్కృతి మరియు సంప్రదాయం. దేవి తన ఆశీర్వాదాలను అందరిపైనా ప్రసాదించుగాక" అని డాక్టర్ నీలిమ ఈ వేడుక యొక్క ప్రాముఖ్యతనునొక్కిచెప్పారు. తెలంగాణసుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం మరియు జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుపుతూ, సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజలను ఏకం చేసేవిలువలుమరియుసంప్రదాయాలను పునరుద్ఘాటించడం అని ఈ సందర్భంగా డా.కోట నీలిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్, రవి, రజనీకాంత్, గోవింద్ రాజ్, శంకర్ గౌడ్, అమృత, పద్మావతి, ఆండాళు, సుకన్య, శ్రీవేణి, శారద, దేవి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు :ప్రణయ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ నివాసం, శ్రీ రామ్ కుంట, కేటీఆర్ కాలనీ, రెడ్డీస్ ఎవెన్యూ, 191 ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలలో సద్దుల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. కేటీఆర్ కాలనీ, బతుకమ్మ వేడుకలు.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కేటీఆర్ కాలనీ వద్ద బి"ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు%ు% స్థానిక కార్పొరేటర్ "బి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ కాలనీ టీమ్ అసోసియేషన్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ స్థానిక కార్పొరేటర్ రవి కిరణ్ " సులోచన రాణి, అమృత, వసంత, లిఖిత, పద్మ, సుబ్బా లక్ష్మి,.191 ఎన్టీఆర్ నగర్ లో.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 191 ఎన్టీఆర్ నగర్ గ్రౌండ్ నందు బి191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ వేడుకల్లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు శోభారాణి, అనూష, స్వప్న, స్వాతి, పగడాల లక్ష్మి,గాయత్రి, సరోజ,లలిత, వినోద్ద,రెడ్డీస్ ఎవెన్యూ బతుకమ్మ వేడుకలు.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రెడ్డీస్ ఎవెన్యూ కమ్యూనిటీ హాల్ వద్ద బి" రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డీస్ ఎవెన్యూ బతుకమ్మ టీమ్ అసోసియేషన్ శ్రీలత, చుక్క పద్మ, నిర్మల, లక్ష్మి, దివ్య, అనూష, శిరీషా, సుమ, స్వప్న, అరుణ శ్రీ, ఇందిరా, దేవి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ కోసం పూలు కాదు పూల కోసమే పండగ పూలనే





దేవతగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ పండుగ అని తీరొక్క రంగుల్లో పూలు తీసుకొచ్చి రంగురంగుల బతుకమ్మ పేర్చి సాక్షాత్తు ఆ గౌరమ్మ తల్లినే మన ఇంటి ఆడపడుచుగా భావించి ఆ తల్లిని పూజించే ఈ బతుకమ్మ పండుగ గొప్ప పండుగ ఊరు ఊరు వాడ గడప గడప లో ఆడపడుచులు అందరూ కలిసి కదం కదం కలుపుతూ అందమైన గాజుల సప్పుడు గొంతెత్తి పాడుతూ అమ్మవారిని వేడుకుంటూ అందరూ చల్లగా ఉండేటట్లు కాపాడు తల్లి అంటూ కోట్లాది ఆడపడుచులు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు ఎంఎం

## చిత్తారమ్మ దేవాలయంలో

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, గొట్టే ముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి లోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలకు శరన్నవరాత్రి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి




కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మేకల రమేష్, మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, మల్లేష్ యాదవ్, ఆర్. వాసు, రాజు యాదవ్, అనిల్, రాజు, కృష్ణవేణి, జ్యోతి పాల్గొన్నారు.



## సనత్‌నగర్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ నవరాత్రి సందర్భంగా మహంకాళి ఆలయ సందర్శన

### సనత్‌నగర్ డివిజన్‌లోని ఏడు ఆలయాలు రామ్ గోపాల్ పేట్ డివిజన్‌లోని మహంకాళి ఆలయ సందర్శన,పూజలు







**ఖైరతాబాద్ అక్టోబరు 11 (నవభూమి ప్రతినిధి)** సనత్ నగర్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ నవరాత్రి సందర్భంగా సనత్ నగర్ డివిజన్ లోని ఏడు ఆలయాలు మరియు రామ్ గోపాల్ పేట్ డివిజన్ లోని మహంకాళి ఆలయాన్ని సందర్శించారుఈ సందర్శనలో డాక్టర్ కోట నీలిమ భక్తులతో మరియు ఆలయ కమిటీ సభ్యులతో భేటీ అయ్యారు. ఆలయాల్లో పూజలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు, సమైక్యత కోసం దేవీ ఆశీస్సులు అందుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరోసారి మండిచేయి :మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి.** గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 100 కోట్లు ఇచ్చి, తెలంగాణకు గుండు సున్నా మిగిల్చింది. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించ లేకపోయారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. లోక్‌సభలో బీఆర్ఎస్ ఉండి ఉంటే, తెలంగాణకు అన్యాయం జరిగేది కాదు!కేంద్ర బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేసి, ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద 15,000 కోట్లు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చారని మా బాధ కాదు, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే మా ఆవేదన.నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ మొదటి నుండి మొండి చెయ్యే. తెలంగాణ రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకు? తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

## అమ్మవారిని దర్శించుకోండి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని ఫాక్స్ సాగర్ లో సౌథం రాయ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలోపాల్గొని,ప్రజలుఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారులి. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ద్వారంపూడి నాగి రెడ్డి, బాలాజీ, సాయి రాజ్ వర్మ, భాస్కర్ రెడ్డి, మహిళ నాయకురాలు తులసి, యువజన నాయకులు శ్యామ్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ని కలిసిన పార్లమెంటు మీడియా సెల్ కన్వీనర్‌తో పాటు, బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11: ( నవభూమి ప్రతినిధి)** హెూంశాఖ సహాయ శాఖ మంత్రి వర్యులు బండి సంజయ్ ని కరీంనగర్లో ఈరోజు వారి నివాసంలో పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు లీగల్ సెల్ కన్వీనర్ శేషారావు బిల్డర్ సెల్ కన్వీనర్ జి పద్మ ప్రసాద్ నిజాంపేట్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గుప్తా నిజాంపేట్ కార్యదర్శి కౌశిక్నాయుడు మర్యాదపూర్వకం కలిసి దసరా శుభాకాంక్షలుతెలియజేయడం జరిగినది



## వివేకానందనగర్ డివిజన్‌లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మ ఉత్సవాలు పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు







**కూకట్‌పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గురువారం రాత్రి అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్లోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సప్తగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, పటేల్ కుంట పార్క్, నవభారత్ వెల్ఫేర్ అసోసియేషన్, మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర్ నగర్, వెంకటేశ్వర నగర్35 బ్లాక్, రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రిక్షా పుల్లర్స్ కాలనీ, ప్రగతి నగర్ లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో స్థానిక మహిళలు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు.

## సద్దుల బతుకమ్మలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11:(నవ భూమిప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మీనాక్షి ఎస్టేట్స్ మరియు కుత్బుల్లాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని బతుకమ్మను అందంగా పేర్చిన మహిళలకు బహుమతులు అందజేసిన 132 బీజేపీ జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్ర రెడ్డి ఈ కార్యక్రమంలో ఝాన్సీ , బాలమణి గారు తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా న్యూ హఫీజ్‌పేట్ మార్తాండ నగర్ సద్దుల బతుకమ్మ సంబరాలు

## నేటితో ముగియనున్న బతుకమ్మ ఉత్సవాలు

## సద్దుల బతుకమ్మలో పాల్గొన్న చిన్నారి దక్షియణి









**ఖైరతాబాద్ అక్టోబరు 10 (నవభూమి ప్రతినిధి)** అంగరంగ వైభవంగా న్యూ హఫీజ్పేట్ మార్తాండ నగర్ సద్దుల బతుకమ్మ సంబరాలునేటితో ముగియనున్న బతుకమ్మ ఉత్సవాలు. న్యూ హఫీజ్పేట్ మార్తాండ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆడపడుచుల ఆటపాటలతో ఆశ్వయుజ మాసంలో తొమ్మిదో రోజైన దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మ పండుగను తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ.. ఇలా రెండుబతుకమ్మలను పేర్చి.. హెూరెత్తే ఉయ్యాల పాటలతో మారు మ్రోగుతున్న చప్పట్ల మోతలతో మహిళలంతా ఎంతో వైభవంగా బతుకమ్మ ఆట ఆడారుసద్దుల బతుకమ్మకు ఎంతో ప్రీతికరమైన పెరుగన్నం, చిత్రాన్నం, పులిహెూర, కొబ్బరిపొడి, నువ్వులపొడి.. ఇలా ఐదు రకాల సద్దులను అమ్మకు నైవేద్యంగా సమర్పించి ఆట పూర్తయిన అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

# ఎంపీ వద్దిరాజు ఇంద్రకీలాద్రిలో దుర్గమ్మకు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు





**హైదరాబాద్, అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి.** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం తన కుటుంబసభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీకనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్నారు ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగాభవానిలతో కలిసి ఆలయానికి చేరుకోగా అధికారులు, వేద పండితులు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు గర్భగుడిలో తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు వేద పండితులు వారికి ఆశీర్వచనాలు పలికి,అమ్మవారి కుంకుమ ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు లిఆలయం వద్ద ఎంపీ వద్దిరాజును మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సినీనటులు అశోక్ కుమార్,అనన్య నాగండ్ల తదితర ప్రముఖులు కలిశారు

# సినీ హీరో రాజేంద్ర ప్రసాద్‌ను పరామర్శించిన కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, మంద మల్లికార్జున్ రెడ్డిలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** సినీ హీరో రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో శుక్రవారం కేపి.హెచ్.బి కాలనీ ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ లోని ఆయన నివాసంలో తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, తమిళనాడు తెలుగు యువ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఎం.ఎం.ఆర్ క్రియేషన్స్ చైర్మన్ మంద మల్లికార్జున్ రెడ్డి లు రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం గాయత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ తో తమకు ఎనలేని బంధం ఉందని, నవోదయం అనే సినిమా నుండి తమకు పరిచయం ఏర్పడిందని వారి కుటుంబ సభ్యులతో కూడా మంచి అనుబంధం ఉందని అన్నారు. చిన్న వయసులోనే గాయత్రీ కి ఇలా జరగడం ఎంతో బాధను కలిగించిందన్నారు. అందరిని నవ్వించే రాజేంద్రప్రసాద్ కుటుంబంలోనే నేడు ఈ విషాద ఘటన జరగడం ఎంతో బాధాకరమన్నారు. ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.





# బాచుపల్లిలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11:** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బత్కుమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సతీమణి కోలన్ నీరజ రెడ్డి గార్లు పాల్గొని మహిళలుకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్ ,కోలన్ కృష్ణ రెడ్డి,కోలన్ వీరేందర్ రెడ్డి ,కాసాని సుధాకర్ ,కోలన్ సీతారాం రెడ్డి ,కోలన్ యుద్ధం రెడ్డి ,సత్యనారాయణ,ఆగం రాజు ,దూసకంటి వెంకటేష్ ,మంగలి అశోక్ ,సి ఎచ్ ,జీతయ్య జైపాల్ రెడ్డి , కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి,కోలన్ బల్ రెడ్డి కోలన్ విక్రమ్ రెడ్డి , విషువర్ధన్ రెడ్డి బాచుపల్లి గ్రామా పేదలు తదితరులు పాల్గొన్నారు .

# టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన శిరీష సత్తూర్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** విజయ దశమి పర్వదినం సందర్భంగా టి పి సి సి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దసరా పండుగ ప్రజలందరికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలిగేలా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె సోదరుడు ఈవూరు సుజిత్ కుమార్, మధు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# నేను చదువుకునే రోజుల్లో మోకాళ్ళలోతు నీళ్లు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు











**హైదరాబాద్,ే అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి.** నేను చదువుకునే రోజుల్లో మోకాళ్ళలోతు నీళ్లు, గుట్టల మీదుగా ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ రోడ్లు దాటుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడిని..నా బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎట్లా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని నా తల్లిదండ్రులు ఆందోళన చెందే వారు మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తలదువ్వి చేయి పట్టుకొని నడిపించుకుంటూ వచ్చేది నేను బడికి వెళ్లి తిరిగి వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉండేది రాష్ట్రంలోని పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దు అని, ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఈ పాఠశాలలకు నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూర్చొని డిజైన్లు చేశాం.. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న అనుభవాలను సైతం పంచుకున్నారు.మార్పుకు విద్యా కారణమని ఆలోచించి మంత్రి మండలి లో చర్చించి డిజైన్ల ను ఖరారు చేశాం.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల









**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మవారిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు ముంత రాములు యాదవ్, బాణాల ప్రవీణ్, సురేష్ ముదిరాజ్, నాగరాజ్ ముదిరాజ్, ఉత్సవ సమితి సభ్యులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# దేవీ నవరాత్రుల ఉత్సవాలో పాల్గొన్న కొలను హనుమంత్ రెడ్డి








**కుత్బుల్లాపూర్** ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ మరియు 128 డివిజన్ %×ణూా% పరిధిలోని ఎల్. ఎస్ ఫంక్షన్ హాల్, గిరి నగర్ వాసుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బుయ్యని. శివ కుమార్, ప్రకాష్, శ్యామ్ బాబు, వెంకటేష్, భాస్కర్, గిరి, శ్రీనివాస్ ముదిరాజ్, మురళి, నాగరాజ్, రమేష్, మదన్ గౌడ్, మల్లేష్ తదితరాలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ వద్ద చెత్త డంపింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

## బిజెపి నాయకులు ఆకుల సతీష్ డిమాండ్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11:** బాచ్ పల్లీ ఫోలీస్ అధికారులు వేస్ట్ డంప్ చేస్తున్నారని ఐదు లారీలను సీజ్ చేసి కేసులు నమోదు చేసిన మున్సిపల్ అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి వల్ల 10,000 పైనేశారు. దీన్నే అలుసుగా తీసుకున్న వేస్ట్ మెటీరియల్ తరలించే ముఠా మల్లొకసారి నిజాంపేట్ కార్పొరేషన్ డబుల్ బెడ్రూంలో పక్కనే వేస్ట్ మెటీరియల్ తో పెద్ద కొండం తయారు చేశారు. మున్సిపల్ అధికారుల సహకారంతోనే ఇదంతా జరుగుతుందని తక్షణమే చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులకు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు



# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 295 దరఖాస్తులు అందాయి









**హైదరాబాద్,ే అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 295 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 90, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 32, విద్యుత్ శాఖ కు సంబంధించి 18, హెూం శాఖ కు సంబంధించి 10, ఇతర శాఖలకు సంబంధించి 145 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# రతన్ టాటాకు నివాళులర్పించిన ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ వెంకట రామారావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి):** ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ వెంకట రామారావు అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ డివిజన్, వివేకానంద విగ్రహం వద్ద పారిశ్రామికవేత్త టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎర్ర యాకన్న, రామోజీ నవీన్, స్థానికులు మణి, రాఘవేంద్ర, ఆకాంక్ష కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి** :ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ బాపూజీ కాలనీ లో వైభవంగా సద్దుల బతుకమ్మ,దుర్గ దేవి నవరాత్రి ఉత్సాహ సంబరాలలో పాల్గొన్న నగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు ఈ కార్యక్రమం బాపూజీ కాలనీ మహిళలు,కాలనీ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నడం జరిగింది











# జిహెచ్ఎంసి సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** విజయ దశమి (దసరా) సందర్భంగా శుక్రవారం వివేకానంద నగర్ డివిజన్ లొని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్, ఎంటామాలజీ, ఎలక్ట్రికల్, హెచ్ఎండబ్ల్యూఎస్ సీవరేజ్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ వినాయక చవితి దగ్గర నుండి బతుకమ్మలు, నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రజలకు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది వారి కుటుంబాన్ని కూడా చూసుకోకుండా నిరంతరము పని చేశారని గుర్తు చేశారు. ఉన్నతాదికారులు మాకు సహకరించి బతుకమ్మ ఆడడానికి తాత్కాలికంగా లైటింగ్, బతుకమ్మ ను నిమర్జనం చేయడానికి తాత్కాలిక నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారని తెలిపారు. వాటికి నిధులను మంజూరు చేసిన అధికారులకు, పోలీస్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ,అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గణేష్ నగర్,చింతల్, రంగారెడ్డి నగర్,కుత్బుల్లాపూర్ విలేజ్,రాజీవ్ గాంధీ నగర్,చిత్తారమ్మా టెంపుల్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారినిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, దుర్గారావు చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ అంతయ్య గౌడ్ గారు యాదగిరి బాబు కూన జై కుమార్ గౌడ్ నరసింహారెడ్డి లింగం యాదవ్ వెంకటేష్ యాదవ్, మోతేశ్రీనివాస్, సాయికుమార్, బాలప్ప కూన రవీందర్ గౌడ్ కూన జగన్ గౌడ్ మణికంఠ, రఘు యాదవ్, భాస్కర్ రావు దుర్గాప్రసాద్, రాధాకృష్ణారెడ్డి జిమ్ వేణు బాలరాజు తదితరులు పాల్గొన్నారు



## యువత వ్యాపారం వైపు అడుగులు వేయడం అభినందనీయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11: ( నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ గాజుల రామారం రాచకొండ రజక ధోబీ ఘాట్ వద్ద రాచకొండ సాయి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాకాల్ లాండ్రి సర్వీసెస్ అధునాతన లాండ్రీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ యువత స్వశక్తితో వ్యాపారం వైపు అడుగులు వేసి అభివృద్ధిని సాధించాలన్నారు. ఏఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల దివాకర్, బోయిని మహేష్, సమ్మయ్య యాదవ్, నారాయణ, లక్ష్మణ్, సయ్యద్ అసిఫ్, ప్రవీణ్, ప్రసాద్, జునైద్, గౌస్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, దుర్గా, రజక సంఘం సభ్యులు రాచకొండ నర్సింగ్ రావు, సత్తయ్య, గోపాల్, రాజు, సంతు, సింగారం మల్లేష్, జూకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



**హైదరాబాద్,ే అక్టోబర్ 11, నవభూమి ప్రతినిధి.** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర దసరా (విజయదశమి) సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు దసరా సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా గడిపి పాలపిట్టను దర్శించుకుని,జమ్మి చెట్టుకు తమ కోరికలను నివేదించి, దాని ఆకులను బంగారంలా పెద్దలకు అందించి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు దసరా పండుగ తెలంగాణ ప్రజలకు అతి ముఖ్యమైనదని,ప్రత్యేకత కలిగి ఉందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు విజయదశమి సందర్భంగా తాము ఎంచుకున్న రంగాలలో రాష్ట్ర ప్రజలందరికి విజయాలు చేకూరాలని,సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన అభిలషించారు రాష్ట్ర ప్రజలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు దసరా శుభాకాంక్షలు తెలిపారు పండుగను శాంతియుతంగా, ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలను కోరారు

# నిజాంపేట్ ప్రజలు ఆరోగ్యవంతులై ఉండాలి: ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి












**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** మహా నవమిసందర్భంగా పూర్ణాహుతి నిజాంపేట ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్య భోగభాగ్యాలు కలగాలని ఆరోగ్యవంతులై జీవనం గడపాలని ఆలయ ధర్మకర్త శ్రీమాన్ కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి పది రోజులుగా జరుగుతున్నటు వంటిమహచండీయాగానికి మహా పూర్ణాహుతిని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల క్షేమమే మా సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి , పంగా శ్రీనివాస్ రావు ఆలయ ప్రధమ పూజారి సత్యం పంతులు, మల్లేష్, బిర్ర చందు,దేవేందర్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది. మహానవమి సందర్భంగా 33వ డివిజన్ కార్పొరేటర్ మాజీ సర్పంచ్ నిజాంపేట్ కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి 191 లో నల్ల పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారి అనుగ్రహం నిజాంపేట్ ప్రజలందరి మీద ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు శ్లాఘనీయం

- దుస్తులు పంపిణీ చేసిన సొప్పరి రవికుమార్
- పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- అభినందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 11 (నవభూమి ప్రతినిధి ):** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు శ్లాఘనీయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సొప్పరి రవికుమార్ (టోనీ) తన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు ప్రజాభవన్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. గ్రామాలు, కాలనీల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలను అందించారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గణనీయమైనదని అన్నారు. విధి నిర్వహణలో వారు చేస్తున్న సేవా ఎంతో గొప్పదని ప్రశంసించారు. ప్రజలంతా దసరా పండుగను సుఖ,సంతోషాలతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కాలనీలు పచ్చగా, పరిశుభ్రంగా ఉన్నాయంటే దానికి కారణం పారిశుద్ధ్య కార్మికులేనని అన్నారు. కార్మికుల కృషి వర్ణరహితమని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తమ వంతుగా అండగా నిలుస్తానన్నారు. సొంత ఖర్చులతో దుస్తులను పంపిణీ చేసిన సొప్పరి రవికుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలందరికీ ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ బర్ల మంగ జగదీశ్వర్ యాదవ్, సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 27 మాదిగల అలైబైల్ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11: (నవభూమి ప్రతినిధి)** ఈ 27,న సాయంత్రం 3 గంటలకు సూరారం విలేజ్ విఐపి ఫంక్షన్ హాల్లో జరగబోయే మాదిగల అలై బలై కి సంబంధించిన వాల్ పోస్టర్ సూరారం సిఐ చెతుల మీదిగా ఆవిష్కరించడం జరిగింది మాదిగల అలైబాలై కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది ఆహ్వానించిన వారు మహా ఎం ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ దండు వినోద్ కుమార్ మాదిగ, జిల్లా నాయకులు హరి మాదిగతదితరులు,

## వైభోపేతంగా జరిగే జగన్మాత నవరాత్రి ఉత్సవాలు



**ఖైరతాబాద్,ే అక్టోబరు 11 (నవభూమి ప్రతినిధి),** సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరులో.గోకుల్ నవదుర్గ అసోసియేషన్ అధ్యక్షులు కే. మోహన్ యాదవ్, మరియు కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వైభోపేతంగా జరిగే జగన్మాత నవరాత్రి ఉత్సవాలలో శ్రీ దేవీ ఉపసకులకు 38 స్వాములు మరియు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ వారు ఘనంగ పూజలు, అభిషేకాలు నిర్వహించారు

## కాంగ్రెస్ ప్రముఖులను కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఈరోజు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీరోహిత్చౌదరినీమర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్,ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు వెండి ఆభరణాలు సమర్పించిన కార్పొరేటర్ కొలుకుల జగన్









**కుత్బుల్లాపూర్ అక్రోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** జ,గద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు, అలివేలు మంగ అమ్మవార్లకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి రెండు లక్షల ఐదు రూపాయల విలువగల వెండి కిరీటాలను సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరు ఆయురారోగ్యాల తో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవార్లకు కానుకలను చెల్లించుకోవాలనే మొక్కును నవరాత్రుల సందర్భంగా చెల్లించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్.. దేవస్థానం ఈవో కృష్ణమాచార్యులు. డివిజన్ అధ్యక్షులు. రుద్ర అశోక్. మల్లేష్ గౌడ్. పాపయ్య గౌడ్. విట్టల్ ముదిరాజ్. నరసింహారెడ్డి. తోక యాదగిరి. సాయిలు యాదవ్. సత్య రాజు. గూడా సంతోష్. కమిటీ సభ్యులు. ప్రవీణ్ గుప్తా. వెంకటేష్. మహేష్. సమ్మయ్య యాదవ్. నగేష్.. ఇంద్ర గౌడ్. శాంతి. తదితరులు పాల్గొన్నారు

## దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు మండపాలను సందర్శించుకున్న. కార్పొరేటర్ కొలుకుల జగన్







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 11 ( నవభూమి ప్రతినిధి)** దేవినవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ శుక్రవారం రోజున డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం జగద్గిరి నగర్ లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. ప్రవీణ్ గుప్తా. రమేష్ గుప్తా. .లక్ష్మణరావు. సతీష్ గుప్తా. రాజు. శంకర్ గుప్తా. సంతోష్ గుప్తా. ఉపేందర్. సంతోష్. రాజ్ కుమార్. చిన్న. దేవేందర్. ఇంద్ర గౌడ్. శాంతి. వరలక్ష్మి. శ్రీనివాస్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం కార్మికులకు బట్టలు పంపిణీ

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం లో డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కి సంబంధించిన జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు దసరా సందర్బంగా బట్టలను పారిశుధ్య కార్మికులకు అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.





## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు

# ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యంశ్రీరంగం
- అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత
- ప్రామాణికమైన విద్యను అందించేందుకు కృషి
- 4-12వ తరగతి వరకు షాద్‌నగర్ 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 11, (నవభూమి ప్రతినిధి) :** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేసింది. అందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన భూమి పూజ, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయనతో పాటు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీ రంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మించడాం చాలా గర్వంగా ఉందన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ పాఠశాలలు నాలుగు నుండి పన్నెండవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందించడంతో పాటు ఒక్కో లైబ్రరీలో ఐదు వేల పుస్తకాలు, అరవై కంప్యూటర్లు, తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, ప్రత్యేకంగా స్పోర్ట్స్ గ్రౌండ్ ను కూడా ఏర్పాటు చేస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యలో అన్ని వర్గాలకి సమన్యాయం జరగాలనే లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన ముఖ్యమంత్రి చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వేల పాఠశాలలను మూసి వేసిందని, పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతో బిఆర్ఎస్ సర్కార్ పనిచేసిందని విమర్శించారు.



## మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన

# బస్తీ వాసులు

- సంజయ్ గాంధీ నగర్ గుబురు గుట్ట బస్తి అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ గుబురు గుట్ట కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సభ్యులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్లోనితననివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు నారాయణతో పాటు ఇతర సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అభినందించి, ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాల తోటే బస్తీల అభివృద్ధి సాధ్యమవుతుందని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారంతోపాటు బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వారికి హామీ ఇచ్చారు.వివిధ బస్తీలు, కాలనీల నుండి పలువురు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బండారు నారాయణ, సభ్యులు రమేష్, రాజు, పరమేష్, గంగా, వెంకటేష్, కిరణ్, రాజేష్, సోహెల్, సుధీర్, మహేష్ యాదవ్, చిన్న, దుర్గేష్, కిరణ్, శ్రీకాంత్, బాలు, అబ్రహం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 ప్రదానోత్సవ కార్యక్రమం



**వరంగల్, 11 అక్టోబర్ (నవభూమి):** నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్. ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి!

టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి- లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుంది. జీ తెలుగు సీరియల్ జంటలతో సాగే మ్యూజికల్ డాన్స్ వార్లో సరిగమప సింగర్స్ పోటాపోటీ ప్రదర్శన ఆకట్టుకుంటుంది. అంతేకాదు, ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుంది.యాక్షన్ ప్రియుల కోసం లైవ్లో గగన్ రౌడీలతో చేసే ఫైట్ సీక్వెన్స్ ఆసక్తికరంగా సాగుతుంది. డాన్స్ కాంపిటీషన్లో భాగంగా జూనియర్లు రెట్రో ప్రదర్శన ఇవ్వగా, సీనియర్లు ట్రెండింగ్ పాటలకు డాన్స్ చేసి అలరిస్తారు.